
# అంపశయ్యపై అడ్వకేట్

జి. నరసింహమూర్తి




స్నానపూజా పునస్కారాలయ్యేసరికి లాయర్ శ్రీరామారావు గారికి ఎనిమిది అవుతుంది రోజూ. తాపీగా బయటకొచ్చి తన ఆఫీసుగదిలోకూర్చున్నారు. అప్పటికే పది మంది క్లయింట్స్ వచ్చి ఆయన కోసం అరుగు మీద కొందరూ, అరుగుకింద కొందరూ నీరసంగా పడున్నవాళ్లంతా, కరెంట్ షాకు తగిలిన వాళ్ళలా లేచి నమ్రతగా నమస్కారం చేశారు.

అప్పుడే మనవడు నరసింహారావుని వెంటవేసుకొచ్చిన సూరమ్మ, అందరికంటే ముందుకెళ్ళి లాయర్ శ్రీ రామారావుగారికి నమస్కారం పెట్టింది. లాయరుగారు ఆమెను అంతకు ముందెప్పుడూ చూల్లేదు.

'మా మామ్మగారండి' అంటూ నరసింహారావే పరిచయం చేశాడు.

ఆమె పేరు సూరమ్మ. సూరమ్మకి డెబ్భై సంవత్సరాలు. ఆమె తండ్రి అప్పట్లో అడబాల రామకృష్ణారావు అనే పెద్ద లాయరుగారి దగ్గర పెద్ద పాలేరు. రామకృష్ణారావుగారికి 'లా' మీద యెంత పట్టు వుండేదో 'లాండ్'మీద కూడా అంత పట్టు వుండేది. అంటే ఆయన 'లాండ్ లార్డ్ లాయరు'. ఆ విధంగా సూరమ్మకి లా అన్నా, లాయర్లన్నా బెరుకు లేదు సరికదా, తన తండ్రి ద్వారా రామకృష్ణరావుగారి లా పాయింట్లు బుర్రలో పెట్టుకుని వ్యవహరించ గలిగే అసాధారణ స్త్రీ.

లాయర్ శ్రీ రామారావుగారు కేసు వాదిస్తే అది నెగ్గి తీరాల్సిందే. ఆయన నిజాయితీయే ఆయనకెన్నో పదవులు తెచ్చి పడేసింది. కొందరు తప్పుడు రాజకీయవేత్తలు ఆయన్ని రాజకీయ రొంపిలో పడేయాలను కున్నారు, కాని అటువైపు ఆయన వెళ్ళలేదు, సరికదా రాజకీయనేతల్నే తన చుట్టూ తిప్పు కున్నారు. ధార్మిక దృష్టి గల వారేమో ఆయన మాట 'లా' పుస్తకంలో ఓ సెక్షనంత బలంగా పనిచేస్తుంటాది.

శ్రీ రామారావుగారికి ఉదయం చాలా బిజీగా వుంటుంది. అయినా ముసలావిడ ముందుకొచ్చింది కనుక విషయం యేమి టన్నట్టు కళ్లతోనే అడిగారు.

సూరమ్మ చెప్పడం ప్రారంభించింది.

"నాకు నలుగురు కొడుకులండి అందులో పెద్ద కొడుకు తాతా రావండి. వాడే అందరికంటే పెద్దోడు, తెలివైన వాడూనూ. పెళ్లిచేసి అడి ముంతా చెంబూ వాడికిచ్చేసి యేరెట్టాశామండి. ఇద్దరు పిల్లలు కలిగారు. పిల్లలు కలగడంతో ఇంక ఉన్న ఊళ్లో యెంత యెముకలు విరగ్గొట్టుకున్నా లాభంలేదని పరాయి రాష్ట్రానికెక్కడికో పోయి ఏదో కాస్త సంపాయించుకున్నాడు. ఈలోగా ఇంకో యిద్దరు పిల్లలు కలిగారు. మొత్తం నలుగురు సంతానం. వాళ్లని చదివించుకుంటూ చిన్న కొంపా రెండెకరాల పొలమూ కూడ బెట్టు కున్నాడు. పెద్దోళ్లు యిద్దరూ యెదిగొచ్చారు. వాళ్ళకీ పెళ్ళీ పేరంటం చేశాడు. వాళ్ళు కూడా గవర్నమెంటు ఉద్యోగాలు చూసుకున్నారు. వాళ్ళకి పిల్లలు కలగడం వాళ్లూ యెదిగిరావడం మామూలే కదండీ"

"ఇంతకీ నువ్వు చెప్పే అసలు విషయం రెండు ముక్కల్లో చెప్పు" అన్నారు లాయర్గారు.

"ఇలా అంటున్నానని మీరేమీ అను కోకండి. ఓ యింటికి పునాది వుంటుంది. ఓ తప్పుకి కారణం వుంటుంది. రెండు ముక్కల్లో తేల్చి పారేసేదే అయితే కోర్టుల్లో ఒక్కోకేసు పదేసి సంవత్సరాలు యెందుకు నలుగుతాది బాబూ?"

ముసలావిడ అతి తెలివికి లాయర్ గారికి కొంచెం చిరాగ్గానే వున్నా "కోర్టుకి కావా ల్సింది రూల్సు- పాయింట్స్" అన్నారాయన.

"అదే పాయింటుకొస్తున్నానండి. నా పెద్ద మనమడు సత్యమూర్తి. గారాంగానే పెరిగాడు. కష్టమంటే తెలియదు. వాడు పెళ్లి తర్వాత అత్తవారింట్లో తిష్టవేసి, వాళ్లిచ్చిన భూమిలో బంగారంలాటి కొంప కట్టుకుని అక్కడే ఉండిపోయాడు పిల్లల్తో. రెండోవాడు నరసింహారావు అంటే వీడు. యింట్లోనే ఓ పాలేరులా పనిచేస్తూ చదువుకుంటూ సొంత శక్తిమీద ఉజ్జోగం సంపాదించుకున్నాడు. యింటి బాధ్యతల్ని తల్లిదండ్రుల్ని తమ్ముళ్లనూ చూసుకున్నాడు. తన డబ్బుతోనే కానీ కట్నం లేకుండా పెళ్లి చేసుకున్నాడు. తన తమ్ముళ్ల పెళ్లీ పేరంటాళ్లు కూడా వీడే చేశాడు".

"అవన్నీ కోర్టుకి అక్కర్లేదు" అన్నారు లాయరుగారు కరాఖండిగా. "కోర్టుకి కావాల్సిం దల్లా, వీలునామాలో తండ్రి యేం రాసాడన్నదే కోర్టుకి కావాలని నాకూ తెలుసుగాని బిడ్డలన్న వాళ్లు తమ స్వార్థం కోసం, తండ్రి సంపాదన కోసం, గర్భశత్రువులుగా ఎలా మారిపోతారో కోర్టుకి అక్కర్లేదంటే అసలు నీతికి విలువే ముంది? నీతిలేనప్పుడు కోర్టులెందుకు? నల్ల కోట్లు యేసుకునే ప్లీడర్లెందుకు? - అంతా ఈ చదువుకున్నోళ్ల మాయ" అంది నిస్పృహగా.

లాయర్గారికి ముసలావిడ ఆవేదనా, ఆలోచనా, ఆ లాజిక్కూ కారణంగా ఆమెపై గురీ గౌరవంలాంటివి పెరిగాయి. "చూడండి మామ్మగారూ! ఈ కథంతా నాకు తెలుసు. తండ్రికి చెందిన రోడ్డు పక్క అరవైసెంట్లు భూమిలో తండ్రి అంగీకారం ప్రకారమే మీ రెండో మనవడు నరసింహారావు తనకు వచ్చే పదిహేను సెంట్లలో ఓ యిల్లు కట్టుకునేందుకు పునాదులు వేశాడు. ఆ డాబా యిల్లు గుమ్మాల వరకూ లేచిన తర్వాత తండ్రి కాలం చేశాడు.

## నానీలు

ఆ దంపతులు
చాలా ధనవంతులు
బిడ్డల ప్రేమ దక్కక
దరిద్రులు.

ముందుమాట
వ్రాయడమంటే ఎంత ప్రేమో?
చెత్త సాహిత్యం
అవుతుంది సువర్ణం.

ఎన్నింటినో గెలిచాం
అబ్బో గొప్ప....
ఏం లాభం?
నాలుకతో ఓడాం !

అహో కాలమా....
మనిషిని ఆధునికం చేశావు
మరి
బుద్ధిని మరిచావేం?

ఎంత దాహమేసిందో?
ఉదయాన్నే
నది ఆతిథ్యం
అందుకున్నాడు సూర్యుడు.

అతనికి చాలా పొదుపు
వెయ్యి అప్పు తెచ్చి
జాగ్రత్తగా వాడాడు
విస్కీకి.

– కోపూరి పుష్పాదేవి

కాని తండ్రి తన మరణానికి ముందు వీలునామా రాసి ఉంటే బాగుండేది. కాని అది రాయకుండా ఆయన పోయారు. ఈలోగా పూర్తి ఆస్తిపాస్తుల్ని నలుగురు కొడుకులకీ నాలుగు వాటాలుగా రాసినట్టు మీ పెద్దమనవడు సత్యమూర్తి, ఆయన భార్య బలవంతంమీద ఓ వీలునామా సృష్టించాడు - అయితే ఒక విధంగా ఈ కేసుకి ఓ మొదలూ చివరా దొరికినట్టయింది. ఇందులో ఓ పాయింటు దొరికింది. తండ్రి వీలునామాలో ఏయే హద్దుల్లో ఎవరెవరు యిల్లు నిర్మించుకోవాలన్నది లేకపోవడంతో నరసింహారావు కట్టుకుంటున్న పదిహేను సెంట్ల భూమీ అతనికే చెందాల్సి వుందికదా?" అన్నారు లాయర్‌గారు.

సూరమ్మకు లాయరు గారి తెలివి తేటలు అర్థమయ్యాయి.

"అన్ననే తండ్రిగా నమ్ముకున్న తమ్ముడి యిళ్లు కట్టుబడి ఆపుచేయడం నా పెద్ద మనవడికి న్యాయమంటారా? తమ్ముడి పక్కనే వాడి వాటా వుందిగా కట్టుకోవాలంటే! అత్తారింటికాడ వో యిల్లు కట్టుకుని పెళ్లాం బిడ్డల్తో కులుకుతున్న వాడికి, కొంపాగోడు లేని తమ్ముడు తన పిల్లల కోసం తండ్రి ఆస్తిలో తనకొచ్చే వాటాలో ఓ కొంప కట్టుకుంటున్నందుకే కదా కోర్టుకెక్కి కొంపను వీధిలో పడేశాడు - తమ్ముడు తన పెళ్లాం బిడ్డల్తో యేడుస్తుంటే, అత్తారింటి దగ్గర కట్టుకున్న కొంపలో హాయిగా కులుకుతూ తమ్ముడు కట్టుకునే కొంప మీద స్టే ఆర్డరు తెచ్చాడంటే ఇంకేమనుకోవాలి ఈ అన్నదమ్ముల్ని? -ఈ బొమ్మలాట వెనక వాడి పెళ్లాం నక్క జిత్తులు అన్నీ యిన్నీ కావు - ఈ దుర్మార్గం కోర్టుకెలా తెలుస్తోంది లాయరు గారూ?" అడిగింది ముసలావిడ.

శ్రీ రామారావుగారు ముసలావిడితో అంత ఓపిగ్గా చర్చించారంటే కోర్టు గుమస్తా సూర్యనారాయణ ఆశ్చర్యపోయాడు.

ఉమ్మడి ఆస్తికి సంబంధించిన వ్యవహారంలో లాయర్ గారు కూడా మంతనాలు జరుపుతున్నట్టుగా, ఆ ఆస్తిలోనే త్వరలో యింటి నిర్మాణం చేసే ప్రయత్నంలో లాయర్‌గారు ఉన్నట్టు లాయర్ గుమస్తా సూర్యనారాయణకి చాలాకాలంగా విషయం తెలుసు, అదే ఆఫీసులో పని చేస్తున్నాడు కనుక.

"అన్నదమ్ములన్న వాళ్లు, ఆస్తి పంపకాలవ్వకుండా స్థిరాస్థిలో గృహనిర్మాణం చెయ్యడం తప్పు మామ్మగారూ!" అన్నారు శ్రీ రామారావుగారు ఖచ్చితంగా.

"మీరు కూడా మీఅన్నగార్నీ, తమ్ముడుగార్నీ పిలిపించి ఓ కాగితం ముక్క రాయించుకుంటే బావుంటుంది కదండీ" అనేశాడు ప్లీడర్ గుమాస్తా సూర్యనారాయణ చటుక్కున.

లాయర్‌గారికి చుర్రుమంది తన దగ్గర పనిచేసే గుమాస్తా తనకి సలహా యిస్తున్నందుకు.

"అది మాకు తెలుసులేవేయ్,నోర్మూసుకుని నీ పనిచూసుకో" అని గద్దించి పది అర్జంటు పనులు సూర్యనారాయణ నెత్తిన రుద్దారు లాయరుగారు ఆ కోపాన్ని చల్లార్చుకోవడానికి.

"పెద్ద కొడుకులకీ, ఆఖరి వాళ్లకీ, వయస్సులో సుమారు ఇరవై సంవత్సరాల తేడా వల్ల చిన్నవాళ్లను పైకి తెచ్చే వరకూ ఆస్థి పంపకాలు జరపకుండానే వాళ్ల తండ్రి చనిపోయాడు. చిన్న మనవడు ఆస్థిలో వాటా ఇపుడే కావాలంటం లేదు కదా! కేవలం కొంపకి కాస్త స్థలం అడిగాడు- అదీ తనకు రావాలసిన చోటులోనే కదా- కాని సరిగ్గా అదే దిక్కులో నాకు చెందుతుందనీ, నేను పెద్దోన్ననీ అఘోరించి పాలవెల్లిలాంటి కొంపని కోర్టు కెక్కించారు వాడూ, వాడి పెళ్ళామూను" అంటూ ముసలావిడి ఏవోవో శాపనార్థాలు పెట్టింది.

ఇంతలో బయట అంబాసిడర్ కారాగింది. అందులోంచి ఓ బట్టతలాయన దిగాడు. చేతిలో పొడుగ్గా చుట్టబడిన పేపరు రోలు ఒకటుంది.


"ఆ బట్టతలాయనే లాయర్‌గారి తోడల్లుడు. ఆర్ అండ్ బీలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ యింజనీర్" అక్కడున్న వారిలో ఎవరో అన్నారు.

ముసలావిడికి అర్థమయ్యింది కొంచెం. వచ్చినాయన లాయర్‌గారు కట్టబోయే యింటి ప్లాను వేసి తానే స్వయంగా తెచ్చినట్టు.

ఆ యింటి ప్లానూ, దాని విధానం చూసిన వాళ్ళంతా 'ఇలాంటి యిల్లు మన మూడు మండలాల్లో యెక్కడా యింత వరకూ కట్టించి వుండరండీ' అంటూ తెగ పొగిడారు.

శ్రీ రామారావుగారు కట్టబోయే సైటు కూడా మంచి నదరలో ఉన్నదాయె. వెనకాల కోర్టు బిల్డింగులు, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసూ, పడమరవైపున అరఫర్లాంగు దూరంలో గవర్నమెంటు హాస్పిటల్, దాని ప్రక్కనే డైలీ మార్కెట్, వీక్లీ మార్కెట్ సహారా పరివార్ పారా బాంకింగ్ బిల్డింగ్ వగైరాలున్న పెద్ద సెంటరు.

శ్రీ రామారావుగారి పెద్దన్నగారు అదే ఊళ్ళో కొడుకు దగ్గర కాలక్షేపం చేస్తున్నాడు. ఆధ్యాత్మికంగా అవీ ఇవీ చేసుకుంటాడు. మూడో ఆయన ఈయనకంటే చిన్నవాడు. చెన్నై, హైదరాబాద్‌లు తిరుగుతుంటాడు టీ.వీ. ఆర్టిస్టుగా, సినీ ఆర్టిస్టుగా. చెన్నైలో స్థిరపడిపోయి పది సంవత్సరాలకు పైనే అయ్యింది. ఆ పిత్రార్జితమైన ముప్పై సెంట్లలోనూ ఇరవై సెంట్లకు మార్కెట్ వ్యాల్యూ మీద పది



శాతం కలిపి అన్నగారికీ, తమ్ముడుగారికీ యివ్వడానికి అంగీకారం కుదుర్చుకుని చాలా కాలమయ్యింది. అదే విషయం ఇంట్లో ఇతరత్రా పెద్దల సమక్షంలో ఖరారై పోయింది. 'రిజిస్ట్రేషన్ ఖర్చులు వృధా ఎందుకు? మనం మనం ఒకే గర్భాన పుట్టినవాళ్ళం' అని అన్నగారూ తమ్ముడు గారూ స్పష్టం చేసేశారు.

ఆ శ్రీరామచంద్రుడైనా అధర్మం వైపు మొగ్గు చూపవచ్చు గాని, అగ్నిలో కడిగిన తన వంశంలోనూ, పాదరసంలో వడగట్టిన తన గోత్రంలోనూ ఒక్కసారి అనుకున్నతర్వాత, భూమ్యాకాశాలు తల్లకిందులైనా ఇకమాట మారదని లాయర్ శ్రీ రామారావుగారికి పూర్తి నమ్మ కం,విశ్వాసం. సోదరబంధ శిలా శాసనం ఆయన దృష్టిలో.

లాయర్‌గారు క్లయింట్స్ మాట మరచిపోయి, యింటి ప్లాన్‌లో లీనమయ్యి పోయారు.

ముసలావిడకు ఆయనతో చెప్పకుండా వెళ్లేందుకు మనస్కరించలేదు. ఆయన పని తొందర్లో ఉండి ఏమనుకున్నా ఫర్వాలేదని" వెళ్తాను లాయర్‌గారూ! మా మనవణ్ణి మీరే గట్టెంక్కించాలి- మీకు రుణపడి వుంటాం" అంది.

ఆయన ఆవె మాటల్ని చాలా సింపుల్‌గా తీసుకున్నారు. ఏది ఏమైనా ముస లావిడ చాదస్తం మీద అలసత్వం.

ఏమనుకున్నదో ఏమో, ముసలావిడ మళ్లీ లాయర్‌గారి నుద్దేశించి"ఇలా అంటున్నా నని ఏమనుకోకపోతే ఓ మాట బాబూ! - తమ యింటిప్లానంటున్నారు. యిల్లు కట్టించుకునే యేర్పాటుల్లో ఉన్నారు. అన్నదమ్ముల ఉమ్మడి ఆస్తులైతే కాస్త అవన్నీ సక్రమంగా సరిచేసుకున్న తర్వాతే పనుల్లోకి దిగడం మంచిది నాయినా!" అన్నది ముసలమ్మ తన అనుభవాల పొరలను తొలగిస్తూ.

శ్రీ రామారావుగారికి తన అన్న దమ్ముల్ని తక్కువ చేసి మాట్లాడినందుకు ఒళ్లు కంపరమెత్తిపోయింది. నోట అక్షరం ముక్క లేదు. కాటికి కాళ్లు చాసుకున్నది కూడా తన కుటుంబ వ్యవహారాల్లో సలహాలిచ్చే వరకూ వచ్చింది. తన అన్నదమ్ముల గురించి వెట కారంగా మాట్లాడడమా - అదీ పదిమంది ఎదుటాను...

"వయస్సులో పెద్దదానివి కదాని తలవాలేసుకు వింటున్నాను ఓ సీనియర్ లాయర్‌గా తలపండి పోయినవాణ్ణి.అయినా మీ వాళ్ళలాంటి బుద్ధులు మాకు రావు. మీ అంతస్థేమిటి - మా అంతస్థేమిటి' - వెళ్లవమ్మా, వెళ్లు'' అంటూ లాయర్ శ్రీ రామారావు గారు తీవ్ర స్వరంతో తన కప్పటి వరకూ ఆమె మీదున్న అక్కస్సంతా భళ్లున కక్కేశారు.



'ప్రాచీన ఆధునిక తెలుగు సాహిత్య రత్నాలు' పుస్తక ఆవిష్కరణ సభలో రచయిత చిందాడ చిన్నోడు, అద్దేపల్లి రావమోహన రావు, దత్తు, రామతీర్థ, మాకినీడి సూర్యభాస్కర్, డి.వి.వి.యస్.ఎన్. మూర్తి తదితరులు చిత్రంలో ఉన్నారు.

* *

మూడు నెల లయింది.

నరసింహా రావు మీద అతని అన్న సత్యమూర్తి వేసిన స్టే ఆర్డర్ వెకేట్ అవ్వ డమూ, తర్వాత కోర్టు ద్వారా ప్రమాద కరమైన పరిణామాలు అంతగా లేనందున ఇల్లుకట్టుబడి పని చకచకా మళ్ళీ ప్రారంభించాడు నరసింహా రావు లాయర్‌గారి అనుమతిపై.

అసలు అంతటితోనే శాశ్వతంగా ఆగి పోతాదనుకున్న సొంతిల్లు సుందరస్వప్నం, స్లాబ్ వరకూ అవ్వడం అటు నరసింహారావు కంటే అతని మామ్మను చాలా సంతోషపరిచింది.

ఇంటి కట్టుబడిపనిలో నిలువునా మునిగిపోయారు మూన్నెళ్లు.

మూణ్ణెళ్లు తర్వాత లాయర్‌గారు జ్ఞాపకం వచ్చారు.

"ఆ లాయర్‌గారే ఆదుకోకపోతే బంగారంలాంటి కొంపను పునాదుల్లోనే వదులు కొని ఆ జరిగిందానికి జీవితాంతం కుమిలి కుమిలి యేడ్వాల్సి వచ్చేది కదరా మనవడా, ఆ మహానుభావుడు పుణ్యమా అంట, నీ అన్న తల పెట్టిన తప్పుడు పని నుంచి తప్పించి ఆదు కున్నారు. ఈవేళ నువ్వో కొంప కట్టుకున్నావు. ఆయన రుణం తీర్చుకోవాలి గనుక నేను పిడకలూ, పుల్లలూ అమ్మి ఓ వెయ్యి రూపా యలు పోగుచేశాను. ఆయనకిచ్చి ఓ నమ స్కారం పెట్టుకు వద్దాం పద అంటూ సూరమ్మ మనవన్ని ప్రోత్సహించింది.

ఏ మూలనో మూలుగుతూ పడుం డాల్సిన ముసలమ్మ కున్న కృతజ్ఞతా జ్ఞానం తనకు లేకపోయిందేనని సిగ్గుపడ్డాడు నర సింహారావు.

లాయరు గారింటికి చేరేటప్పటికి, అది లాయరుగారు ఇల్లేనా అనిపించింది. పొద్దు పొడిచేసరికి క్లయింట్స్‌తో కరమిరలాడుతూ ఉండే అరుగురు ఖాళీ. లాయర్ గుమస్తా రాలేదు తొమ్మిది దాటినా. ఆయనుండే అద్దె పోర్షన్ తాళం వేసి వుంది. పక్క పోర్షన్లో పాలుపోసి వెళ్ళిపోతున్న పాలవాణ్ణి లాయర్‌గారి గురించి ఆరాతీస్తే, ఆయన భార్యా ఎదిగిన పిల్లలూ పుట్టింట్లో వుంటున్నట్టు, ఆయన మాత్రం ఒక్కరూ వుంటున్నట్టూ, సెంటర్లో యిల్లు కట్టించుకుంటున్నారని చెబుతూనే వెళ్ళిపోయాడు సైకిల్ మీద.

ఆయన అసలు మళ్ళీ ఏ టైంకి తిరిగొస్తారోనన్న అనుమానంతో మామ్మా, మనమడూ ఇల్లు కడుతున్న సైటు దగ్గరికే బయలు దేరారు తెలిసిన ఊరేకనుక.

* * *

విశాలమైన భవనానికి గాను స్లాబ్ లెవిల్లోకి ఇరవై నాలుగు పిల్లర్లు బ్రహ్మాండంగా లేచాయి. స్లాబ్ వెయ్యడానికి కంకర, ఇసుక సైటులో చిన్న కొండల్లా పోసి వున్నాయి. ఓ పక్క ఇనుము అన్ని సైజుల మడతలూ పెద్ద లాటుంది. మరో మూల టార్పోలియన్ షీట్‌తో కప్పిన షెడ్డు. అందులో హై క్వాలిటీ సిమ్మెంటు బస్తాలు.

లాయర్ శ్రీరామారావుగారు ఎప్పుడూ పరిశుభ్రంగా, తెల్లని బట్టల్లో కాంతిమయంగా కనిపిస్తూ ఉండేవారల్లా మాసినగడ్డంతో, దుమ్ము కొట్టుకుపోయిన బట్టల్తో, నీరసించిపోయిన శరీరంతో, ఏవో కొత్త సత్యాలు వెదుకుతున్న లోతైన కళ్లతో ఓమూల సిమ్మెంటు పిల్లర్‌కి నడుం వాల్చుకుని, శూన్యానికి కేంద్ర బిందువు ఏమై వుంటుందానన్నట్టు ఆలోచిస్తున్నట్టు వున్నారు.

"నమస్కారం లాయరుగారూ" అంది ముసలావిడ.

లాయర్‌గారు ఆ దివ్యమైన కంఠ స్వరం గురించే ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న వాడిలా ఆతృతతో చటుక్కున అటు చూశాడు. ఆమెను చూడ్డంతోనే ఓ దివ్య సందేశం గుర్తుకొచ్చినట్టు, ఆయన ముఖంలో ద్యోతకమయ్యింది.

ముసలావిడికి లోకానుభవంతాలూకు వాస్తవాల వెలుగులు ఆమె మనస్సులో మెదిలాయి.

చుట్టూ ఆమె పరీక్షగా చూసింది.

ఇంటి కట్టుబడి కొచ్చిన సరకు నిన్నా మొన్నటిది కాదు. అలాలేదు. అక్కడ రెండు నెలల్నుంచి పడి ఉన్నట్టుంది.కొన్ని సామాన్లు చిందర వందరగాపడు న్నాయి.కొంతపాడయ్యి పోతోంది.

ఏదో గాయం కారణంగా విలపించిన కళ్లు ఎండిపోయినా, ఆ క్షణంలో ఆత్మీయుల్ని కలిసిన ఆనందంలో మళ్లీ చెమర్చాయి లాయర్‌గారి కళ్ళు.

"యేం జరిగింది లాయర్ బాబూ?" అడిగింది ముసలావిడ.

అప్పట్లో ముసలావిణ్ణి, ఆమె మాటల్నీ చాలా నిర్లక్ష్యంగా చూసినందుకు పశ్చాత్తాపం కలిగిందాయనకు.

"మామ్మగారూ! మీరు పెద్దవారు, మీరు అప్పట్లో మా అన్నదమ్ముల గురించి అనుభవ పూర్వకంగా చెప్పినవి అమూల్యమైన సలహాలు.కాని నేను పెద్దలాయర్నన్నీ, మాది ఓ పద్ధతైన సాంప్రదాయకులమనీ అను కున్నాను. కాని అదంతా వట్టిదని తెలిసిపోయింది.

"ఏం జరిగింది బాబూ?"

"తల్లిదండ్రులు తమ ఆస్థులుగా బిడ్డల్ని కంటారు. బిడ్డలు మాత్రం తల్లిదండ్రుల ఆస్తుల కోసమే పుట్టామంటారు. ఆ బిడ్డలకు గడ్డం మీసాలొచ్చింతర్వాత ఆస్థిపంపకాలకి పోరు ప్రారంభిస్తారు, ఇది ఈ విశ్వంతీరు అని తెలుసు కున్నాను"అన్నారు లాయర్ శ్రీరామారావుగారు.

వకీలుగారు వేమనలాగ మాట్లాడి నందుకు, చిన్నవాడైనా ఆయనకు సాష్టాంగ నమస్కారం చెయ్యాలనిపించింది ముసలావి డకు ఆమె ముఖంలో ఏదో వెలుగురేఖ జాలు వారింది.ఎక్కన్నుంచో వచ్చిన చిరుగాలికి ఆమె ముగ్గుబుట్టలాటి తలలో వెంట్రుకలు ఎగిరాయి. ఆయన తెలుసుకున్న తత్త్వం ఆయన నోటంటే విందారని ఎదురు చూస్తుంది ముస లావిడ.

నరసింహారావు చేతులు కట్టుకుని నిల బడివున్నాడు. గురువు సమక్షంలో శిష్యునిలా.

లాయర్ శ్రీ రామారావుగారు నిస్పృహతో, నీరసంగా ఫౌండేషన్ సిమ్మెంట్ బీమ్ మీద కాళ్లు చాపుకుని నిర్లిప్తంగా పడుకొని "అప్పట్లో నరసింహారావు ఉమ్మడి ఆస్తిని పార్టీషన్స్ చేయించుకోకుండా, రిజిస్ట్రేషన్ అవకుండా ఇంటి నిర్మాణం ప్రారంభించి నందుకు నేను అడ్వకేటుగా చీవాట్లు పెట్టాను–

"మామ్మగారు మూడు నెలల క్రితం ఉమ్మడి ఆస్తుల్ని ఖచ్చితంగా విడగొట్టుకోకుండా, యింటి నిర్మాణం చేయవద్దని హెచ్చరించి నపుడు, అడ్వకేట్ నయిన నాకు సలహా లివ్వ వద్దనీ, మా అన్నదమ్ముల్లో అటువంటి అర మరికలుండవనీ కసిరాను–కోపపడ్డాను.

"కాని నా స్వంత అన్నా, నా స్వంత తమ్ముడూ అంగీకారం ప్రకారమే ఇక్కడ వో యిల్లు కట్టుకునేందుకు కట్టడంలో మూడు లక్షలు పోసేసరికి జ్యేష్ఠుడినైన నాకూ ఈ భూమిలో వాటా వుందని మా అన్నయ్యా, కనిష్ఠుణ్ణి నాకూ వాటా వుందని నా తమ్ముడూ నాపై దావా వేశారు. కమీషన్ వేయించి స్టే ఆర్డరు తెచ్చారు. నా కంఠం మీద కత్తి పెట్టారు. నమ్మించి నన్ను వెన్నుపోటు పొడిచారు. నా పిల్లలకు ఓ గూడులేని వాళ్లను చేశారు" అంటూ ఆయన కన్నీరు పెట్టుకున్నారు.

నమ్మకద్రోహానికిబలై అంపశయ్య పై ఉన్న అడ్వకేట్‌గార్ని చూస్తుంటే ముస లావిడ లోకానుభవం గోదావరివరదలా పొంగింది.


సాహిత్య మాసపత్రిక

చదవండి! చదివించండి!

చందాదారులు కండి!

సంవత్సర చందారూ. 120/-

3 సంవత్సరాలకు రూ. 330/-

విశిష్ట సభ్యత్వం రూ. 3000 /-

U.S.A - 25$